క్లుప్తంగా

నేడు గడప గడపకు..

పిచ్చాటూరు: పిచ్చాటూరు సచివాలయ పరిధిలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 గంటలకు గంగుంట వద్ద ఉన్న గ్రామ దేవత గంగమ్మ ఆలయంలో పూజల అనంతరం ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాలని తెలిపారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన



మాట్లాడుతున్న న్యాయమూర్తి బేబీరాణి

శ్రీకాళహస్తి: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా శనివారం యాంటీ ర్యాగింగ్‌పై శ్రీకాళహస్తి న్యాయస్థానం సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కేసులో ఇర్కుక్కుంటే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. న్యాయమూర్తి కృష్ణప్రియ, న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య, ప్రిన్సిపాల్, సిబ్బంది, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరుల పాల్గొన్నారు.

సంఘాల పనితీరు ఆధారంగా గ్రేడింగ్



మాట్లాడుతున్న ఫైనాన్స్ డీపీఎం వెంకటేశ్వర్లు

సత్యవేడు: మహిళా సంఘాల పనితీరు ఆధారంగా సాధించిన మార్కులతో గ్రేడింగ్ కేటాయిస్తారని జిల్లా ఫైనాన్స్ డీపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సంఘాల గ్రేడింగ్‌పై సంఘమిత్రల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సంఘమిత్రలు అన్ని సంఘాలను ఏగ్రేడ్‌లోకి తీసుకురావాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో 74 శాతం గ్రేడింగ్ ఉందన్నారు. నాలుగు గ్రేడ్ల లోపు ఉండే సంఘాలకే వార్షిక రుణాలు అందుతాయన్నారు. నెలకు రెండు సార్లు విధిగా సమావేశాలు నిర్వహించడం, రికార్డులు నిర్వహణ బట్టి నాలుగు గ్రేడ్లు నిర్ణయిస్తారని తెలిపారు. 75 శాతానికి పైగా మార్కులు సాధిస్తే ఏగ్రేడ్, 70నుంచి 75శాతం లోపు వస్తే బిగ్రేడ్, 70లోపు వస్తే సీగ్రేడ్, 60 శాతం లోపు మార్కులు వస్తే డి గ్రేడ్ ఇస్తారన్నరు. ఆరూరు, జడేరి, పుదుకుప్పం, అలివేలు మంగాపురం సంఘమిత్రలు ఏగ్రేడుపై దృష్టి సారించాలన్నారు. లీగల్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, సీసీ పయని, డేటా ఎంట్రీ ఆపరేటర్ నందిని పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ముఖ్యమంత్రి కార్యదర్శి



పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ముత్యాల రాజు దంపతులు

శ్రీకాళహస్తి: శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారిని శనివారం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాలరాజు కుటుంబ సమేతంగా సేవించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆర్డీఓ రామారావు, ఈఓ సాగర్ బాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా వారు గురుదక్షిణామూర్తి సన్నిధిలో తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.

సంక్షేమ ప్రదాతకు తోడుగా ఉంటాం..

- గడప గడపకు మన ప్రభుత్వంలో స్పష్టం చేసిన మహిళలు
- అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: రానున్న ఎన్నికల్లో ఎంత మంది ఒక్కటైనా సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగా ఉండి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించుకుంటామని మహిళలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి వద్ద స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రేణిగుంట పాంచాలినగర్‌లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యాయి. తొలుత ఆయనకు నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, కరెస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రతి గడపలో ఆయనను సాదరంగా ఆహ్వానించి జగనన్న పాలనలో పథకాలు నేరుగా ఇంటికే చేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. సంక్షేమ ప్రదాత జగనన్నకు వచ్చే ఎన్నికల్లో తోడుగా నిలిచి మరోసారి గెలిపించుకుంటామని ఎమ్మెల్యేకు మాటిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాల లబ్ధి అందకుంటే దరఖాస్తు చేసుకుంటే లబ్ధి చేకూరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, గంగారి రమేష్, సర్పంచ్ నగేషం, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజ, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రసూల్, షబ్బీర్, ఇరానీ ఖాదర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జగన్, యోగేశ్వరరెడ్డి మన్యం శ్రీనివాసులురెడ్డి, శ్రావణి, రహీం, శంకర్‌రెడ్డి, మల్లిరెడ్డి, ఈశ్వరి, ఎంజీ రాజేష్, ఆనందరావు, సుందరమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట పాంచాలినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

కొలువుకు సిద్ధమైన గణపయ్యలు



అమ్మకానికి సిద్ధంగా గణపయ్యలు

శ్రీకాళహస్తి: పట్టణంలో వినాయకచవితి సందడి మొదలైంది. ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోటాపోటీగా మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు నెలలుగా వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన కార్మికులు ప్రతిమలను విక్రయాలకు సిద్ధం చేశారు. పట్టణం, పలు గ్రామాల నిర్వాహకులు విగ్రహాలను తీసుకెళ్లేందుకు తయారీ కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఈ సారి వినాయక విగ్రహాలకు బాగా డిమాండ్ పెరిగింది. రూ.5వేలు నుంచి రూ.30వేల వరకు అమ్ముతున్నారు. పెండ్లిమండపం, భేరివారి మండపం,బాబుఅగ్రహారం కూడలి వద్ద భారీ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు.

నవిసంధి వినాయకులకు దేవస్థానం సారె

ఆలయ నాలుగు మాడ వీధుల్లోని నవసంధి వినాయకులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరపున సారె సమర్పించనున్నట్లు ఈఓ సాగర్ బాబు తెలిపారు. అలాగే చవితి రోజున ఆలయంలోని పాతాళ వినాయకుడు, సిద్ధిబుద్ధి వినాయకుడు, జలవినాయకుడు తదితర అనేక వినాయక విగ్రహాలకు పూజలు చేయనున్నట్లు ఈవో సాగర్‌బాబు తెలిపారు.

ప్రశాంతంగా జరుకోవాలి



పట్టణంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని డీఎస్పీ భీమారావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు, కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

వినాయక ప్రతిమల వితరణ



ప్రతిమలను పంపిణీ చేస్తున్న సురేంద్రకుమార్‌రెడ్డి, పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలోని రోటరీక్లబ్‌లో శనివారం సంఘసేవకుడు, వినాయక చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు సురేంద్రకుమార్ రెడ్డి వినాయక విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్ సీపీ నాయకురాలు పవిత్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 1996 నుంచి ట్రస్టు ద్వారా ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 8 నుంచి 10 అడుగుల వరకు వినాయక విగ్రహాలను తయారు చేయించినట్లు పేర్కొన్నారు. పవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నాయకులు కొట్టేసాయి, వైఎస్సార్ సీపీ నాయకులు సిరాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్ సేవ



నాగలాపురం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీవేదవల్లీ సమేత వేదనారయణస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం అభిషేకం అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఊయలలో కొలువుదీర్చి, తదుపరి ఊంజల్ సేవను వేడుకగా నిర్వహించారు. భక్తులు వీక్షించి తరించారు.

80 మందికి కంటి పరీక్షలు



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో శనివారం సర్పంచ్ మంజుల, తిరుపతి జేపీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. పాతవీరాపురం, ఎస్సీ, ఎస్టీ కాలనీల నుంచి వచ్చిన 80 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆపరేషన్‌లకు ఎంపికైన రోగులను మంగళవారం తిరుపతి తరలించనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పాతగుంట గురవారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు మునిరత్నంరెడ్డి, కోదండరామిరెడ్డి, జమున, మోహన్‌రెడ్డి, హరిదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



ఎస్‌ఐ వెంకటనరసింహం



శివకుమార్‌రెడ్డి సీఐ, నాగలాపురం

బుచ్చినాయుడుకండ్రిగ/నాగలాపురం: మండలంలో వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని నాగలాపురంలో సీఐ శివకుమార్‌రెడ్డి ఎస్‌ఐ వెంకటనరసింహం,బుచ్చినాయుడుకండ్రిగలో తెలిపారు. శనివారం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండపాల వద్ద అగ్నిమాపక, ఎలక్ట్రికల్ ప్రమాదాల నివారణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఊరేగింపు సమయంలో రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకూడదని తెలిపారు. నిమజ్జన సమయంలో ఈతరానివారు విగ్రహంతోపాటు నీళ్లలోకి దిగకుండా కమిటీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల్లో మద్యం సేవించకూడదని, బాణాసంచా పేల్చకూడదన్నారు. డీజే సౌండ్ తక్కువగా పెట్టుకోవాలని, సంస్కృతిక కార్యక్రమాలు తప్ప ఇతర కార్యక్రమాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు.

విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి

వినాయక చవితి ఉత్సవ విద్యుత్ దీపాలంకరణలకు ట్రాన్స్‌కో అనుమతి తప్పని సరిగా తీసుకోవాలనిచ్చినాయుడుకండ్రిగ ఏఈ పుణ్యకోటి తెలిపారు. ఆలంకరణ సంబంధించిన వివరాల దరఖాస్తును తమ కార్యాలయంలో సంప్రదించి అనుమతులు పొందాలన్నారు.

రెజ్లింగ్ రాష్ట్ర పోటీలకు ఎంపిక



విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

ఏర్పేడు: మండలంలోని పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం వడమాలపేటలో జరిగిన జిల్లా స్థాయి రెజ్లింగ్ అండర్-17 పోటీల్లో తమ పాఠశాలకు చెందిన అరవిందకుమార్, మోహన్, ముత్యాలబాబు,హేమంత్ పాల్గొని ప్రతిభ చాటారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ఓజోన్ పొరను కాపాడుకుందాం



బుచ్చినాయుడుకండ్రిగలో విద్యార్థులు ఓ3 అక్షర ఆకృతి



శ్రీకాళహస్తి : విద్యార్థినుల ర్యాలీ



వరదయ్యపాలెం : ప్లకార్డుల ప్రదర్శన

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కాలనీలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. జీవరాశికి రక్షణ కవచమైన ఓజోన్ పొర క్షీణతపై విద్యార్థినులు సేవ్ ఓజోన్.. సేవ్ ఎర్త్, జీరో ఓజోన్..జీరో లైఫ్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ దీనదయాల్, అధ్యాపకులు శైలజ, జమీల, నరసింహారావు, నీరజ, దుర్గ, అనుజ, ఉష పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: సూర్యుని నుంచి విడుదలయ్యే సూర్యరశ్మిలో అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటూ వాటి నుంచి భూమిపై ఉన్న జీవజలాన్ని రక్షిస్తున్న ఓజోన్ పొరను కాపాడుకుందామని ప్రధానోపాధ్యాయులు రమణయ్య, రాజశేఖర్ తెలిపారు. శనివారం బుచ్చినాయుడుకండ్రిగ, నెలవాయి, కల్లివెట్టు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాల్లోని వీధుల్లో ప్లకార్డ్స్, గొడుగులను చేతబట్టి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికి గొడుగులాంటి ఓజోన్ పొరను కాపాడుకుందామని, మానవ తప్పిదాల వల్ల నేడు ఓజోన్ పొర దెబ్బతింటోందని తెలిపారు. దీనివల్ల సూర్యరశ్మిలోని అతినిలలోహిత కిరణాలు నేరుగా భూమిపై పడడంతో మానవులు అనారోగ్యం పాలు అవుతున్నారన్నారు. ఓజోన్ పొరను కాపాడుకునేందుకు మొక్కలను పెంచి, పచ్చదనం నింపాలని తెలిపారు. బుచ్చినాయుడుకండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఓ3 అక్షర ఆకృతి ఆకట్టుకుంది.

వరదయ్యపాళెం: మండలంలోని సంతవేలూరు జెడ్పీ హైస్కూల్‌లో ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక జీవితంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాహనాల నుండి వెలువడే హానికరమైన వాయువుల కారణంగా ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై ప్రసన్నుడి కటాక్షం



తిరుచ్చిపై విహరిస్తున్న స్వామివారు

పుత్తూరు రూరల్: అప్పలాయగుంటలో టీటీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. తిరుచ్చిపై విహరిస్తూ స్వామివారు భక్తులను కటాక్షించారు. వేకువ జామున సుప్రభాత సేవతో శ్రీనివాస స్వామిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేతంగా ప్రసన్న శ్రీవేంకటేశ్వరస్వామిని పట్టు పీతాంబరాలు, విశేష సర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ఊయలలో కొలువు దీర్చారు. భక్తి కీర్తనల నడుమ ఊంజల్ సేవను నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరులతో కలిసి తిరుచ్చి వాహనంపై కొలువుదీరారు. తదుపరి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ తిరువీధుల్లో స్వామివారు విహరించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయ అధికారి శివకుమార్ పర్యవేక్షించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



బహుమతులు అందుకున్న విద్యార్థినులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ వారిచే బీఐఎస్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బీఐఎస్ మెంటర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ ఐఎస్‌ఐ మార్కు వస్తువులను కొనడం ద్వారా వినియోగదారులు నాణ్యతన పొందగలుగుతారన్నారు. ఈ విషయాన్ని పెద్దలకు తెలియజేయాలన్నారు. రమేష్‌బాబు మాట్లాడుతూ భద్రత హామీ, విశ్వసనీయత కోసం నిర్దేశిత ప్రమాణాలతో తయారు చేసే బాధ్యతను ఇండియన్ స్టాండర్స్ బ్యూరో వారు నెరవేరుస్తున్నారని వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఐఎస్‌ఐ స్టాండర్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, బత్తి నాయుడు, మూర్తి, నాగరాజు, శ్రీదేవి, జయశ్రీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు చవితి వేడుకలు



ఎంజీఎం పాఠశాలలో పూజ చేస్తున్న విద్యార్థులు



దిస్కూల్‌లో..



ఏర్పేడు : పాతవీరాపురం పాఠశాలలో..

శ్రీకాళహస్తి: పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఎంజీఎం పాఠశాలలో వినాయక స్వామి ప్రతిమను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. విద్యార్థులు మట్టితో చిన్న చిన్న వినాయక ప్రతిమలను తయారు చేసి సంబరాలు జరుపుకున్నారు. డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మన తెలుగు సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. హెచ్‌ఎం మునిరత్నంనాయుడు, ప్రిన్సిపల్ వీఎస్ రత్నం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ది స్కూల్‌లో కూడా ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ జనార్దన్‌రావ్ జె పవార్, ప్రధానోపాధ్యాయురాలు విశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య, నారాయణ, భాష్యం, విశ్వభారతి, వాణి విద్యామందిర్ తదితర పాఠశాలల్లో కూడా ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించారు.

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పైడి అంకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు ఆలయాలకు బాలాలయ స్థాపన పూజలు



మార్కండేయస్వామి ఆలయ పూజల్లో పాల్గొన్న చైర్మన్ శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న పలు ఆలయాలకు శనివారం బాలాలయ స్థాపన పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీమార్కండేయస్వామి (మార్కండేయ తీర్థం), శ్రీకాశీవిశ్వనాథస్వామి (ఈటీసీసెంటర్), శ్రీదుర్గామల్లీశ్వరస్వామి(కనకాచలం) జీర్ణోద్ధర పనుల్లో భాగంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ స్థానాచార్యులు స్వామినాథన్ గురుకుల్ ఆధ్వర్యంలో సంకల్ప పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి రామనాథ్ గురుకుల్, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజులు ఉపాధి కల్పించాలి

ఏర్పేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జాబ్ కార్డు కల్గిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపా రు. శనివారం మండలంలోని కొత్తవీరాపురంలో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేశారు. కూలీల మస్టర్‌ను పరిశీలించారు. ఆ యన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు తగినన్ని పనులు కల్పించాలని సిబ్బందికి సూ చించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల రైతులను గుర్తించి పండ్లు, పూలు, మునగ తోటల పెంపకం చేపట్టాలన్నారు. ఏపీఓ దేవరి, సాంకేతిక సహాయకుడు మనోహర్ పాల్గొన్నారు.